# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ
ఆంధ్రప్రదేశ్ - 533 001.
ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547
ఎడిటర్: జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 43 ఫిబ్రవరి - 2022 సంచిక -7

## దేవుని శక్తి

శక్తినిగూర్చి, బలాన్ని గూర్చి ఎల్లప్పుడు పోరాడుచున్న ప్రపంచములో మనము ఈనాడు నివసించుచున్నాము. కొన్ని దేశములు వాటికున్న సైనిక, ఆర్థికబలాన్ని బట్టి అవి శక్తివంతమైన దేశములని పరిగణింపబడుచున్నవి. మరికొన్ని దేశములయితే వాటికున్న శక్తిని బట్టబయలుగా చూపించుటలో నిమగ్నులై యున్నవి. అపో.పౌలు రోమీయులకు ఒక పత్రికను ఇంచుమించు రెండువేల సంవత్సరముల క్రితము ఆనాటి ప్రపంచము ఈనాడున్న పరిస్థితులను కలిగియున్న సందర్భములో వ్రాసెను. పౌలు క్రీస్తు సువార్తను అనేక స్థలములలో చాటించెను. దేవుని వాక్యమును ధైర్యముగా బోధించెను. గాని అప్పటికింకను అతడు రోమాలో సువార్తను ప్రకటించలేదు. రోమీయులు వారికున్న బలాన్నిబట్టి, శక్తినిబట్టి గర్వించుచుండిరి. అందువలన పౌలు, “నావలన నైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను. సువార్తను గూర్చి

నేను సిగ్గుపడువాడనుకాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి రక్షణ కలుగుజేయుటకు అది దేవుని శక్తియై యున్నది." యని వారికి తెలియజేసెను (రోమా 1:15,16). మీరు శక్తిని గూర్చి వినాలని కోరుచున్నయెడల, ఉన్న శక్తులన్నిటికంటె మహాశక్తి యిదిగో, యిది దేవుని శక్తి! పాపములో నశించు చున్న వారిని రక్షించునట్టి దేవుని శక్తి యగు సువార్త యిది. చనిపోయి, సమాధిచేయబడి, మృతులలో నుండి తిరిగి లేచిన యేసుక్రీస్తుయొక్క శుభవార్త ఇదిగో, యిదే దేవుని శక్తి!

దేవుడు సర్వశక్తిమంతుడనియు, సమస్తాధికారమునకు ఆధారభూతుడని యు మనము చెప్పుకొనుచూ యుంటాము; అది సత్యమే. ఆకాశము నంటుచున్నట్లగుపడుచున్న పెద్ద పెద్ద పర్వతములు ఆయన శక్తిని మనకు వర్ణించగల స్వల్పచిహ్నములు మాత్రమే. భూమిని కంపింపజేయు ఉరుముల ధ్వని దేవుని స్వరము యొక్క స్వల్ప అనుభూతి మాత్రమే. ఈ విశ్వమును, దానిలోయున్న గ్రహము లన్నియును వాటికవే చలించుచు, ఒకదాని కొకటి ఆకర్షణశక్తిని కలిగి యున్నవంటే, అదియును దేవుని శక్తి యొక్క చిన్న ఉదాహరణమాత్రమే, అందుకే "ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడు పదార్థములచే నిర్మించబడలేదనియు, విశ్వాసము చేత గ్రహించుకొను చున్నాము" అని హెబ్రీ 11:3లో పౌలు పలికెను, అయితే మానవుల ఆత్మలను రక్షించుటకు దేవుడు వినియోగించు సాధనములు యివికావు. రక్షించుటకు సువార్త దేవుని శక్తియైయున్నది.

భౌతికశక్తి, ఆత్మీయశక్తి యను రెండు శక్తులున్నవి. ఒక వస్తువును ఒక చోట నుండి మరియొక చోటకు మార్చవలెనంటే భౌతికశక్తి అవుస

రము. అయితే రక్షణ సంకల్పములో దేవుడు భౌతిక విషయములను గూర్చి చెప్పుటలేదు. ఆయన మానవుల ఆత్మలను గూర్చి చెప్పుచున్నారు. మానవాత్మలను రక్షించు నిమిత్తము ఆయన వినియోగించు శక్తి మానసిక మైనది, ఆత్మీయమైనది. క్రీస్తును గూర్చిన సువార్తయే ఆయన వినియోగించు శక్తి. అది మానవుల హృదయములను మార్చునట్టిది గనుక అది దేవుని శక్తియై యున్నది.

నమ్ము ప్రతివానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది. సువార్త యనగా క్రీస్తుయొక్క మరణ, సమాధి, పునరుత్థాన వాస్తవములు, దేవునిమాటలో శక్తి యున్నది. అందువలననే క్రీస్తు యొక్క సువార్త సర్వలోకమునకు సర్వసృష్టికి ప్రకటింప బడవలెనని ప్రభువు ఆదేశించెను.

దేవుని వాక్యములో శక్తి యున్నది. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను, భూమిపైనున్న వాటన్నిటిని సృజించెను. ఆయన అన్నుడు వినియోగించిన శక్తి యేమిటి? ఆయన మాట పలుకగా సమస్తమును కలిగెను. “నా మాట అగ్ని వంటిది కాదా! బండను బద్దలు చేయు సుత్తెవంటిదికాదా?” యని అందుకే ఆయన యిర్మియా 23:29లో పలికెను. దేవుని వాక్యము పాపియొక్క బండహృదయమును బద్దలుచేసి అతని పాపమును ఒప్పింపజేయ శక్తి కలిగి నట్టిది. “ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముకలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగును విభజించునంతుమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలం పులను ఆలోచనలను శోధించు చున్నది” యని హెబ్రీ 4:12లో వ్రాయబడియున్నది.

యేసు దేవుని కుమారుడు

గనుక ఆయన మాటలలో శక్తి యున్నది. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగులేదు. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. ఆయన ఈ లోకములో యున్నప్పుడు తన నోటిమాటచేత అనేక అద్భుతములను చేసెను. శతాధి పతి యొకడు తన దాసుని స్వస్థతను కోరుచు యేసునొద్దకు వర్తమానము పంపెను. నీవు నా యింటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడనుకాను. అయితే మాటమాత్రము సెలవిమ్ము, అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడు నని అతడు యేసును వేడుకొనెను. ఆయన మాట సెలవియ్యగా ఆ దాసుడు స్వస్థపరచబడెను (లూకా 7:1-10). ఒకనాడు జనులు పక్ష వాయువుతో మంచముపట్టియున్న యొకని ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి. ఆయన ఆ పక్షవాయువుగల వాని చూచి నీవు లేచి నీ మంచమెత్తి కొని నీ యింటికి పొమ్మని చెప్పగా వాడు లేచి తన యింటికి వెళ్ళెను. జనులు అదిచూచి భయపడి మనుష్యు లకట్టి అధికారమిచ్చిన దేవుని మహిమ పరచిరి (మత్తయి 9:1-7). యెరూష లేములో బేతెస్థ అను కోనేటివద్ద ముప్పదియెనిమిది ఏండ్లనుండి వ్యాధి గల ఒక మనుష్యుడుండెను. అతడు స్వస్థపడగోరుచున్నాడని ఆయన యెరిగి, నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని వానితో చెప్పగా వెంటనే వాడు స్వస్థతనొంది తన పరుపెత్తికొని నడిచెను (యోహాను 5:2-9).

ఇవన్నియు యేసు భూమిపై జీవించియున్నప్పుడు ఆయన దేవుని కుమారుడని జనులు విశ్వసించునట్లు చేసెను. కాని ఇప్పుడు నమ్మువానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది. క్రీస్తు మృతులలో నుండి విజేయుడై లేచినప్పుడు ఆయన తన అపొస్తలుల కిట్లు ఆజ్ఞాపించెను: "మీరు

సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధించబడును" (మార్కు 16:15,16).

సువార్తలో దేవుని ప్రేమ మనకు బయలుపరచబడుచున్నది గనుక అది దేవుని శక్తియై యున్నది. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). దేవుడు తన ఒకే ఒక్క కుమారుడగు యేసుక్రీస్తుని మన పాపములనిమిత్తము బలిగా అర్పించి మన యెడల తన ప్రేమను నిరూపించెను. దేవుని కుమారుని యందలి విశ్వాసముద్వారా మనము రక్షించబడగల్గునట్లు ఆయనను మన పాప ప్రాయశ్చిత్తార్థబలిగా చేసెను. మన మింకను పాపములో యుండగనే క్రీస్తు మన కొరకు చనిపోయెను, సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి లేచెఎఓను. అందువలననే క్రీస్తు సువార్త ప్రేమను చాటించే శుభవార్తయైయున్నది.

యేసు రక్తములో శక్తి యున్నది. దేవుని నీతి ఒక పరిపూర్ణ బలి యాగమును కోరెను. ఏలయనగా రక్తము చిందింపబడకుండ పాపక్షమాపణ కలుగదు (హెబ్రీ 9:22). పాప రహితమైన తన జీవితమును, నిర్దోషమును నిష్కళంకమునైన తన పవిత్ర రక్తమును యేసుక్రీస్తు మన కొరకు బలిగా అర్పించెను. తన స్వరక్తముతో దేవుని అతి పరిశుద్ధ స్థలములో ఆయన ప్రవేశించి మనకు నిత్య విమోచనను సంపాదించెను. తన మరణములో ఆయన తన రక్తమును చిందించెను. మరియు పునరుత్థానము ద్వారా ఆయన అతి పరిశుద్ధ స్థలములో

ప్రవేశించి విమోచనను సంపాదించెను. అందువలననే సువార్తలో యేసుక్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థాన ముల వాస్తవములు ఇమిడియున్నవి. గనుక సువార్త దేవుని శక్తియై యున్నది. సువార్తను నమ్ము ప్రతివానికి రక్షణ కలుగజేయు శక్తి దానిలో యున్నది.

యేసుక్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతెకొస్తు దినమున మొట్ట మొదటిగా లోకమునకు సువార్త ప్రకటించబడెను. తన మాటలను వినుచున్న యూదులతో పేతురు ఇట్లనెను: మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొన వలెను...వారు ఈ మాటలు విని విశ్వసించి సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును, మిగిలిన అపొస్తలులను అడిగిరి. అందుకు పేతురు, మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు అని వారికి చెప్పెను. ఆ దినమందు సువార్తను వినినవారు సంతోషముతో బాప్తిస్మము పొందిరి. వారు యించుమించు మూడువేలమంది. మరల కొన్ని రోజుల తరువాత సువార్త ప్రకటించ బడగా అయిదువేలమంది బాప్తిస్మము పొందినట్లు మనము చూడగలము. క్రీస్తుయొక్క పునరుత్థానశక్తిని వారు గ్రహించి తమ హృదయములను సువార్త కొరకు తెరచిరి. సువార్త యిచ్చు ఆజ్ఞలకు లోబడిరి. తమ పాపములనుండి రక్షింపబడిరి.

క్రీస్తు సువార్తకు నీ హృదయ ములో నీవు చోటిచ్చినయెడల ఈ రోజు కూడ నీవు దేవుని శక్తిని చూడగలవు.

అంటే నీవింకను క్రీస్తునందు విశ్వాసివి కానియెడల, ఆయన దేవుని కమారుడని నీవు విశ్వసించవలెను. నీ పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను; క్రీస్తునందలి విశ్వాస మును మనుష్యులయెదుట ఒప్పుకొని పాపక్షమాపణనిమిత్తము బాప్తిస్మము పొందవలెను. అప్పుడు క్రీస్తు సిలువ మహిమను నీ జీవితములో నీవు పొందుదువు. నీవు దేవుని కుమారుడవై రక్షింపబడినవారితో, ప్రభువు సంఘముతో చేర్చబడుదువు. నిన్ను రక్షించుటకు సువార్తలో దేవుని శక్తి ఇంకను ఉన్నదని మరచిపోవద్దుసుమా!

## క్రీస్తు తన్ను తాను నా కొరకు అప్పగించుకొన్నారు

"నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను, ఇకను జీవించు వాడను నేను కాను క్రీస్తేనాయందు జీవించుచున్నాడు" (గలతీ 2:20).

క్రీస్తుపూర్వము 300-400 సంవత్సరముల కాలములో పురాతన పారసీకదేశస్థులు సిలువను కనుగొనిరి. అది ఒక మానవునికి విధించబడే అతిఘోరమైన మరణశిక్ష. అతిఘోరమైన బాధతో ఒకమానవునికి నెమ్మదిగా మరణము సంభవింప జేయు ప్రక్రియ. సిలువవేయబడుటను గూర్చి పౌలు క్రొత్త నిబంధనలో పలుమార్లు చెప్పాడు (1కొరింథీ 1:18, 21,23). క్రీస్తు యొక్క సిలువ మానవ చరిత్రకు కేంద్రబిందువై యున్నది.

క్రీస్తు తన వీపును కొరడా దెబ్బలకు నా కొరకు అప్పగించారు (యోహాను 19:1): క్రూరముగా కొరడా దెబ్బలు కొట్టుటలో మూడు ప్రయోజ నములుండెను. మొదటిగా బంధింపబడినవానికి శిక్షగా కొరడాదెబ్బలు కొట్టేవారు. రెండవదిగా బంధింపబడిన వాని నుండి వానినేరమును ఒప్పింప జేయడానికి అది వినియోగింపబడేది. చివరిగా

సిలువ శిక్ష విధింపబడిన వాడు బలహీనవడి సిలుపపై త్వరగా చనిపోవుటకు దానిని వినియోగించే వారు. చరిత్రను బట్టి కొరడాదెబ్బలు శిక్షగా విధించబడేవి.

**క్రీస్తు ముండ్ల కిరీటము ధరించుటకు తన శిరస్సును నా కొరకు అప్పగించెను (యోహాను 19:2):** ముండ్ల కిరీటము అత్యంత బాధకర మైనదియైనను, బాధకలిగించుట కంటే హేళనకొరకు అది ఎక్కువగా ఉపయోగ పడెను. ముండ్లకిరీటమును రోమా సైనికులు రాజగురుతుగా దానిని క్రీస్తు పై వినియోగించినను అది ఆయనను హీనపరచుటకును, గేలీచేయుటకును ముఖ్యముగా వినియోగించిరి.

క్రీస్తు చేతులతో కొట్టబడుటకు తన ముఖమును నా కొరకు అప్పగించారు (యోహాను 19:3). అట్లు జరుగునని యెషయా ముందుగనే ప్రవచించాడు : "కొట్టు వారికి నా వీపును అప్పగించితిని, వెంట్రుకలు పెరికి వేయువారికి నా ముఖమును అప్పగించితిని" (యెషయా 50:6). ఎవడైనా నిన్ను చెంపమీద కొడితే వానికి రెండవ చెంప కూడ త్రిప్పుమని క్రీస్తు బోధించారు. ఆయన బోధించిన దానిని పరిపూర్ణముగా అమలు పర్చారు (యోహాను 18:19-34).

**క్రీస్తు తన భుజములను నా కొరకు సిలువమోయుటకు అప్పగించారు (యోహాను 19:17) :** శిక్ష విధించబడిన తన సిలువను ఆయనే మోసికొని వెళ్లారు. ఆ సిలువ ఇంచు మించు 150 లేక 200 కిలోల బరువు వుండెను. అంత బరువును కొంత దూరమైనను మోయుటకు ఎవనికైనా చాలకష్టమే. కొరడా దెబ్బలవ వలన అప్పటికే ఆయన బలహీనుడై యుండినను ఆ భార భరితమైన సిలువను ఆయనే మోసికొని వెళ్లారు. ఆయన వేసిన ప్రతి అడుగు నా కొరకు వేసారు.

మేకులు కొట్టబడుటకు క్రీస్తు తన చేతులను, కాళ్లను నా కొరకు అప్పగించారు (కీర్తన 22:16): 1968లో యేసు కాలమునాడు సిలువ వేయబడిన ఒక మనుష్యుని అస్థిపంజరమును శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అతడు కూర్చుండబెట్టి సిలువ వేయబడ్డాడు. అతని రెండుకాళ్లు ప్రక్కకు జరుపబడి వాటి గుండావేకులు కొట్టబడ్డాడు. యేసు ఒక శుక్రవారము నాడు ఆరుగంటలు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సిలువమీద వ్రేలాడారు.

క్రీస్తు తన శరీరమును సిలువ వేయబడుటకు నా కొరకు అప్పగించారు (1పేతురు 2:24): యేసు సిలువ మీద వ్రేలాడుచుండగా ఆయన శరీర బరువు తన ఉదరమువైపు దిగిపోయేది. ఆ బరువు చేత ఆయన ఊపిరి పీల్చుకొనుట బహుకష్టము. అందువలన ఆయన మరలపైకి లేచుటకు ప్రయత్నించేవారు. మేకులు కొట్టబడిన కాళ్లతో తన శరీరాన్ని ఆయన పైకి లేపుటకు ప్రయత్నించే వారు. అట్టి సందర్భములో మాటలాడా లన్నా ఊపిరి ఆడదు. అయినను ఆయన సిలువపై నుండి 7 మారులు మాటలాడినట్లు సువార్తలలో వ్రాయబడి యున్నది. అంత బాధలో యున్నను, తండ్రీ వీరిని క్షమించుమని ప్రార్థించారు. ఆయన అంతము వరకు ప్రేమించారు (లూకా 23:34).

**మన కొరకు పొడువబడుటకు క్రీస్తు తన ప్రక్కను అప్పగించారు (యోహాను 19:34):** యేసు చనిపోయెనని నిర్ధారించుటకు సైనికొకడు బల్లెముతో ఆయన ప్రక్కలో పొడిచాడు. “వెంటనే నీళ్లను రక్తమును కారెను” (యోహాను 19:34). దుష్టుడైన మానవుడు చేసే దుష్టక్రియ యిది.

**–మార్క్‌పోసీ**

# పేతురు యొక్క విశ్వాసము

యేసుప్రభువు బహిరంగ సువార్త చేయుటకు పూర్వము ఆయన త్రోవను సరాళము చేయుటకు దేవుడు బాప్తిస్మమిచ్చు యోహానును పంపెను. “ ఆదినముల యందు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి పరలోక రాజ్యము సమీపించియున్నది. మారుమనస్సు నొందుడి” యని బోధించుచు ప్రజలకు బాప్తిస్మమిచ్చు చుండెను. “ప్రజలందరు బాప్తిస్మము పొందినప్పుడు యేసు కూడ బాప్తిస్మము పొంది ప్రార్థన చేయు చుండగా ఆకాశము తెరువబడి పరిశుద్ధాత్మశరీరాకారముతో పావురము వలె ఆయన మీదికి దిగి వచ్చెను. అప్పుడు నీవు నా ప్రియకుమారుడవు, నీయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెను” (లూకా 3:21,22).

యేసుప్రభువు బాప్తిస్మము పొందక ముందు ఆయన నీతిమంతుడని యోహాను ఎరుగును గాని ఆయనే క్రీస్తు, మెస్సీయా యని ఎరుగడు. “నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపిన వాడు నీవెవని మీద ఆత్మదిగి వచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడు అని నాతో చెప్పెను. ఆయనే దేవుని కుమారుడని నేను తెలిసికొని సాక్ష్యమిచ్చితిననెను” (యోహాను 1:32-34).

## పేతురు రక్షకుని కలసికొనుట

“మరునాడు యోహానును అతని శిష్యులలో ఇద్దరును నిలుచుండగా అతడు నడుచుచున్న యేసువైపు చూచి ఇదిగో దేవుని గొర్రె పిల్ల అని చెప్పెను. అతడు చెప్పిన మాట ఆ యిద్దరు శిష్యులు విని యేసును వెంబడించిరి. యోహాను మాటవిని ఆయనను వెంబడించిన యిద్దరిలో ఒకడు సీమోను పేతురు యొక్క సహోదరుడైన అంద్రెయ. అతడు మొదట తన సహోదరుడైన సీమోనును చూచి మేము మెస్సీయను కనుగొంటిమియని అతనితో

చెప్పి యేసునొద్దకు అతని తీసికొని వచ్చెను. యేసు అతని వైపు చూచి నీవు యోహాను కుమారుడవైన సీమోనువు. నీవు కేఫా అనబడుదువని చెప్పెను. కేఫా అను మాటకు రాయి అని అర్ధము" (యోహాను 1:35-42).

**పేతురు విశ్వాసమును ఒప్పుకొనుట**

యేసు యొక్క బోధలును ఆయన అద్భుత కార్యములును చూచిన శిష్యులు ఆయనే క్రీస్తని గాఢముగా విశ్వసించిరి. గాని ఆయన బోధలను వినిని వారందరు నమ్మలేదు.

"యేసు ఫిలిప్పుదైన కైసర ప్రాంతమునకు వచ్చి- మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొను చున్నారని తన శిష్యులనడుగగా, కొందరు బాప్తిస్మమిచ్చు యోహానని యు కొందరు ఏలియా అనియు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొను చున్నారనిరి. అందుకాయన, మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనే గాని నరులు నీకు బయలు పరచలేదు" అని చెప్పెను (మత్తయి 16:13-17). అదే రకమైన విశ్వాసము నేడు మనకు దీవెనల నిచ్చును. అయితే పేతురు కాలములో వలె నేడును ప్రజలు యేసును గూర్చి రకరకాల భావములను కలిగి యున్నారు.

తదుపరి యేసు కపెర్నహూము లో బహుజనసమూహములకు బోధించు చుండెను. వారిలో అనేకులు ఆయన బోధను గ్రహించుకోలేదు గనుక వెనుదిరిగిరి. "కాబట్టి యేసు మీరు కూడ వెళ్లిపోవలెనని యున్నారా? అని పండ్రెండు మందిని అడుగగా, సీమోను పేతురు, ప్రభువా యెవని యొద్దకు వెళ్లుదుము? నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు నీవే దేవుని పరిశుద్ధుడవని యెరిగి

విశ్వసించు చున్నామని ఆయనతో చెప్పెను" (యోహాను 6:67-69). శిష్యుల గ్రహణశక్తి మితమైయుండి నను, వారి విశ్వాసము వలన యేసు నందు విశ్వాసముంచి ఆయన బోధలను సత్యమని అంగీకరించారు. యేసునందలి విశ్వాసము నేడును అదే ప్రక్రియను కలిగి యుండును.

నిత్యజీవపు మాటలు నేడు మనము కలిగియున్నాము. యేసు శిష్యులను విడిచి వెళ్లిపోయినప్పుడు, ఆయన సత్యవాక్యమును బయలు పరచుటకు వారి యొద్దకు పరిశుద్ధాత్మని పంపెను. ఆయన వాక్యమును వారు క్రొత్త నిబంధన రూపమున నేడు మనకిచ్చారు. మన విశ్వాసము వాక్యమును వినుటద్వారా / చదువుట ద్వారా కలుగును (రోమా 10:17; యోహాను 20:30,31). యేసు సిలువ వేయబడకముందు రాత్రి ఆయన తన శిష్యులకిట్లుచెప్పెను: "నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేకము లున్నవి గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తానే యేమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగినవన్నియు నావి అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును" (యోహాను 16:13-15).

ఫిలిప్పయిలోను, కపెర్నహూములోను పేతురు ఒప్పుకొనినటువంటి విశ్వాసమును నేడు మనము కలిగి యున్నామా? అట్లయితే మనము క్రీస్తు నందు విశ్వాసముంచి, మన నమ్మికను సంపూర్తిగా ఆయనయందే యుంచుదుము. మరియు ఆయన వాక్యమునంతటికీ విధేయత చూపుటకు మన హృదయములను తెరచియుంచుదుము, [illegible] ఆయన సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తు!

– ఓ.పి.బైర్డ్

# తండ్రి పాత్రలో రాజైన దావీదు

యెష్షయి కుమారుడైన దావీదు తన జీవితకాలంలో వివిధ పాత్రలను పోషించాడు. అతడొక గొర్రెలకాపరి. ఆయుధములు మోసేవాడు, రాజైన సౌలు దగ్గర సితారా వాయించువాడు, యెహోవా యొక్క ప్రవక్త, ఒక భర్త. సైనికుడు, తండ్రి మరియు ఒక రాజు. అయితే అన్నిటికంటె ముఖ్యముగా తండ్రిగా యుండుట అతనికి సవాలుగా యుండెను. తండ్రిగా అతడు కనుబరచిన లక్షణములలో కొన్నిటిని మనం తప్పక అనుసరింప వచ్చును. అంతేగాకుండా అతడు మనము అనుసరింపదగని కొన్ని బలహీనతలను కూడ కనుబరచెను. అయితే ఒక తండ్రివలె రాజైన దావీదు లక్షణములను ఇప్పుడు గమనింతుము:

**దావీదు తన కుమారులను సరియైన క్రమశిక్షణలో పెంచలేదు :** దావీదు కుమారుడైన అమ్నోను తన సోదరియైన తామారును బలత్కారముగా చెరచినప్పుడు ఆ సంగతి దావీదు విని బహురౌద్రము తెచ్చుకొనిన వాడాయెను (2సమూ13:21). అయితే అతడు అమ్నోనుపై ఎవ్విధమైన చర్యలు తీసికొనినట్లగుపడదు. అటు తరువాత దావీదు మరియొక కుమారుడైన అదోనీయ తన తండ్రి సింహాసనమును ఆక్రమించుకొన ప్రయత్నించగా అతని తండ్రి నీవు ఈలాగునఏల చేయుచున్నావని అతనిచేత ఎప్పుడును విచారించి అతనికి నొప్పి కలుగ జేయలేదు" (1 సమూయేలు 1:6). క్రమశిక్షణా రాహిత్యము, సహనముల వలన దావీదు కుటుంబము చెడిపోయెను. ఏలీ కూడ తన కుమారులను సరిగ గద్దించనందున యేమి జరిగెనో గుర్తుంచుకొనుము (1సమూ 3:13).

**దావీదు తన కుమారులలో ఒకని యెడల పక్షపాతము చూపెను :**

దావీదుకు అనేక సంతానముండిరి. అయితే వారందరిలోను అతడు అబ్షాలోమును ఎక్కువ ప్రేమించెను. యాకోబు కూడ తన మిగతా 11 మంది కుమారులకంటె యోసేపును ఎక్కువ ప్రేమించి అదే పొరబాటును చేసాడు (ఆది.కా. 37:1-3). దావీదు అబ్షాలోమును ఎక్కువ ప్రేమించి నందు వలన చివరకు అతని కుటుంబానికి, అతని ప్రఖ్యాతికి భంగము కలిగెను. అది రాజ్యముపై కూడ ప్రభామ చూపెను.

**తన కుమారుని యొక్క తిరుగు బాటు వలన కలిగిన శ్రమలను దావీదు అనుభవించెను :** అతడు దావీదు అమితముగా ప్రేమించిన కుమారుడగు అబ్షాలోమే. దావీదుకు వ్యతిరేకముగా అతడు తిరుగుబాటు చేయగా దావీదు యెరూషలేము నుండి పారిపోవలసి వచ్చెను. అబ్షాలోము తన స్వేచ్ఛాపూర్వక నిర్ణయములను గైకొని ప్రవర్తించినను, దాని పర్యవసానముగా దావీదు కుటుంబము అల్లకల్లోలమాయెను. అతని రాజ్యము అంతా గజిబిజి యాయెను. దీనంతటికి దావీదు బత్షెబాతో చేసిన పాపము యొక్క పర్యవసానమాయెను (2సమూయేలు 11).

**దావీదు పుత్రవియోగము వలన కలిగిన దు:ఖమును భరించ వలసి వచ్చెను :** ఏ తల్లిదండ్రియు తన కుమారుడు మరణించాలని కోరు కొనరు. గాని దావీదు అట్టి దు:ఖ ఘడియలను మూడుమారులు ఎదుర్కొనెను. బత్షెబకు పుట్టిన తన మొదటి కుమారుడు, అమ్నోను, అబ్షాలోము కూడ మరణించిరి. అయితే అతని శ్రమలన్నిటిలోను, బలహీనతలలోను పదే పదే శక్తి కొరకు దావీదు దేవుని వైపు తిరిగాడు. "నా రక్షణకు, నా మహిమకు దేవుడే ఆధారము" అని అతడు చెప్పాడు (కీర్తన 62:7).

**తాను మరణించక ముందు**

దావీదు తన కుమారుని యొక్క పని యందు దావీదు ఆసక్తిని కనుబరచెను. తన కుమారుడైన సొలొమోను మందిరము నిర్మించునని దేవుడు దావీదుకు తెలియజేసారు. మందిర నిర్మాణ విషయమై దావీదు బహు ఆసక్తి కలిగి యుండెను. సొలొమోను నిర్మించు చున్న ఆలయము నిమిత్తము దావీదు తన శక్తి వంచనలేక కృషిచేసి ఇశ్రాయేలు జనాంగము నంతను సొలొమోను వైపు త్రిప్పెను. నేటి తలిదండ్రులు తమ బిడ్డల పనిలో ఆసక్తి కనుబరచిన యెడల, ప్రభువు పనిలో ఆసక్తి కనుబరచిన యెడల వారి జీవితము పని సుఖాంతమగును.

దావీదు మరణించక ముందు తన కుమారునికి ఒక చక్కటి హెచ్చరిక నిచ్చాడు : అతడు సొలొమోనుకు ఇట్లు చెప్పాడు : లోకులందరు పోవలసిన మార్గమున నేను పోవుచున్నాను, కాబట్టి నీవు ధైర్యము తెచ్చుకొని నిబ్బరము కలిగి నీ దేవుడైన యెహోవా అప్పగించిన దానిని కాపాడి ఆయన మార్గములననుసరించి నడిచిన యెడల నీవు ఏ పని పూనుకొనినను, ఎక్కడ తిరిగినను అన్నిటిలో వివేకముగా నడుచుకొందువు" (1 రాజులు 2:2,3). ఇంతకంటే ఏ మంచి సలహా ఒక తండ్రి తన కుమారుని కీయగలడు?

మనందరివలె దావీదు కూడ మానవమాత్రుడే. తండ్రివలె అతడు కష్టములను భరించాడు, పొరబాట్లు చేసాడు. అనేక సంగతులు చేసాడు. అయినను అతడు ఎన్నడు దేవుని విడువలేదు. దేవునికి ఇష్టపూర్వక మైనవాడు. ఇంత ప్రఖ్యాతిగాంచిన తండ్రియైన దావీదు నుండి మనము కూడ నేర్చుకోవాలి.

-రోజర్ కేంబెల్

---

**మేము ఇచ్చు బైబిలు కరస్పాండెన్సు కోర్సులో చేరండి. ఒక బైబిలు ఉచితముగా పొందండి**

**సత్యవాణి పోస్టుబాక్స్ నెం.80**

**కాకినాడ - 533 001.**

# చచ్చిన వారికి ఉపకారము చేయుట

మోయాబు దేశములో విధవ రాండ్రయిన నయోమి, రూతు ఇద్దరు బేత్లెహేముకు చేరుకొనిన తరువాత కొంతకాలానికి బోయజు యొక్క ధాతృత్వాన్ని చవిచూడడం మొదలు కొన్నారు. అతని యొక్క మంచితన మును కొనియాడుచు, నయోమి “బ్రదికిన వారికిని చచ్చిన వారికిని ఉపకారము చేయుటమానని యితడు యెహోవాచేత ఆశీర్వదింపబడును గాక యనెను” (రూతు 2:20).

బ్రదికిన వారికి చేయు ఉప కారమును మనము గమనించుట సులభమే. గాని చచ్చిన వారికి బోయజు ఎట్లు ఉపకారము చేయు చుండెను? దాని జవాబు, అతడు నయోమి యొక్కయు, రూతు యొక్కయు అవుసరాలలో సహాయ పడుచుండెను. అట్లు చేయుటలో నయోమి రూతు యొక్క మృతిజెందిన భర్తల యొక్క కోరికను నెరవేర్చు చుండెను. ఏలీమెలెకు భార్య నయోమి, మహ్లోను యొక్క భార్య రూతు. విధవ రాండ్రయిన వారి భార్యలను ఆదు కొనుచు మృతులైన వారిని బోయజు గౌరవించు చున్నాడు.

మనము చనిపోయిన తరువాత విడిచి వెళ్లిన భార్యను, బిడ్డలను ఎవరైనా ఆదుకొంటే అది అత్యంత మధురమైనదిగా యుండును గదా! మన ప్రభువు సిలువ మీద వ్రేలాడుచు తన తల్లియైన మరియ యొక్క బాధ్యతను యోహానుకు అప్పగించారు (యోహాను 19:26,27). ఇంతకంటె ప్రగాఢమైన కోరిక వేరొకటి యుండదు.

విధవరాండ్ర సంరక్షణార్థమైన లేఖనములు పరిశుద్ధ గ్రంథములో మనకగుపడును. ఒక తండ్రి గాని, భర్త గాని మృతిజెంది విడిచి వెళ్లిన వారిని గూర్చి మన ప్రభువు ఎక్కువ ఆసక్తిని కలిగియున్నారు. మోషేధర్మశాస్త్రము కంటే ముందు చనిపోయిన భర్త విడిచి

వెళ్లిన స్త్రీని అతని సహోదరుడు భార్యగా పరిగ్రహించి ఆమెను సంరక్షించవలెననెడి ఆజ్ఞకలదు (ఆది కా.38:6-11). ద్వితీయో 25:5-7 ఇట్టి దాంపత్యమును ఆజ్ఞాపించెను. దానిని సహోదరుని బాధ్యతగా వర్ణించెను. నిర్గమ 22:22,23లో "విధవరాలినైనను, దిక్కులేని పిల్లనైనను బాధపెట్టకూడదు. వారు నీచేత ఏవిధముగానైనను బాధనొంది నాకు మొఱ్ఱపెట్టిన యెడల నేను నిశ్చయముగా వారి మొర వినుదును" అని యెహోవా సెలవిచ్చారు. "ఏలయనగా నీ దేవుడైన యెహోవా పరమ దేవుడును, పరమప్రభువునై యున్నారు. ఆయనే మహాదేవుడు, పరాక్రమవంతుడు, భయంకరుడైన దేవుడు. ఆయన నరులముఖమును లక్ష్యపెట్టనివాడు, లంచము పుచ్చుకొననివాడు. ఆయన తలిదండ్రులు లేనివారికిని, విధవరాలికిని న్యాయముతీర్చి పరదేశియందు దయుంచి అన్నవస్త్రములనను గ్రహించువాడు" (ద్వితీ 10:17,18).

యేసుశాస్త్రులను పరిసయ్యులను గూర్చి హెచ్చరించుచు "వారు విధవరాండ్ర యిండ్లను దిగమింగుచు మారువేషముగా దీర్ఘ ప్రార్థనలు చేయుదురు. వారు మరి విశేషముగా శిక్షపొందుదురని తన శిష్యులతో చెప్పెను" (లూకా 20:47). ఎవరి యిల్లయినను దిగమ్రింగుట తప్పే గాని ఆయన మాటలు వినుచున్న వారిని విధవరాండ్ర విషయములో ఆయన హెచ్చరించారు.

ఈ క్రైస్తవ యుగములో ఆయన విధవరాండ్రను గూర్చి ఇంకెంత ఆలోచన కలిగియుంటారు? నిజముగా నిస్సహాయులైన విధవరాండ్రను గౌరవించి ఆదరించాలని అపొ.పౌలు బోధించాడు (1తిమోతి 5:3-5). ఆదిమ సంఘములో విధవరాండ్రుండిరి. వారిని నాటి క్రైస్తవులు ఆదుకొనిరి. నేడుకూడ అది సరియే. విధవ రాండ్రను అనాథలను ఆదుకొనక పోతే మనం పవిత్రమైన భక్తిగలవారము కాము. "దేవుని

యెదుట పవిత్రమును నిష్కళంక మునైన భక్తియేదనగా దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను తమ యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే" (యాకోబు 1:27).

బోయజు యొక్క మంచి తనమును గూర్చి ప్రస్తావించి నయోమి విధవరాండ్రను ఆదుకొనుటలో యున్న ఆశీర్వాదమును గూర్చి మనకు బోధించినది. మనము విధవ రాండ్రను ఆదుకొన్నప్పుడు, బ్రదికి యున్నవారికి, చనిపోయిన వారికి కూడ ఉపకారము చేయుచున్నాము!

-గ్లెన్‌కోలీ

# దేవుడు నీ కొరకు ఎంపిక చేసిన మార్గము

నీ దారి చీకటిగా యున్నది. నీ నిరీక్షణ అంతయు నిలిచిపోయెను. నీవు ముందుకు చూడగా అంతా చీకటియే. నీవు సరియైన రీతిగా నిర్ణయించుటకు కొట్టుమిట్టులాడు చుందువు. నావల్లకాదని చేతు లెత్తేస్తావు. అది సులభముకాదు. నీవు ఎదురుచూడదగిన దంతయు ఇంతేనా? క్రైస్తవుని జీవితం అంతయు నిరాశ నిస్పృహయేనా? సరియైన మార్గమేదో అతడు తెలిసికోలేడా?

ఇశ్రాయేలీయులు "పగలు రాత్రియు ప్రయాణము చేయునట్లుగా యెహోవా త్రోవలో వారిని నడిపించుటకై పగటివేళ మేఘస్థంభములోను వారికి వెలుగిచ్చుటకై రాత్రివేళ అగ్నిస్థంభము లోను ఉండి వారికి ముందుగా నడుచుచు వచ్చెను" (నిర్గమ 13:21). ఈ సందర్భములో ఇశ్రాయేలీయులు ఐగుప్తును ఎప్పుడు వీడాలో ఆ సమయమును నిర్ణయించిన వాడు మోషే కాదు. అతడు యువకునిగా యున్నప్పుడు తాను ఇశ్రాయేలీయు లను విడిపించగలననుకొన్నాడు. అయితే అతని సమయంతో దేవుడు ఏకీభవించలేదు. దేవుడు ఇశ్రాయేలీయు

లను వెనువెంటనే విడిపించునని మోషే తలంచాడు. గాని దేవుడట్లు చేయలేదు. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి వెలుపలికి రప్పించు సమయమును దేవుడే ఎంపిక చేసారు.

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడిపించినప్పుడు వారి కిష్టమొచ్చిన దారిలో ప్రయాణించుట కుదరలేదు. ఒక దారి పటమును పట్టుకొని మోషే దానిని నిశ్చయించ లేదు. గాని వారిని నడిపించుటకు పగటివేళ మేఘస్థంభమును, రాత్రివేళ అగ్నిస్థంభమును దేవుడు వారికను గ్రహించారు. దేవుని యొక్క నిర్దేశము చొప్పున మోషేయు, ఇశ్రాయేలీయు లును ప్రయాణించిరి.

నెహెమ్యా కాలములో ప్రధాన యాజకునిగా యున్న యెహోషువా ేవుని క్రియలను గూర్చి ఇట్లు చెప్పాడు: ఫరోయు అతని వాసులంద రును అతని దేశపు జనులందరును వారి యెడల బహుగర్వముగా ప్రవర్తిం చిరని నీకు తెలియగా నీవు వారి యెదుట సూచకక్రియలను మహాత్కా ర్యములను చూపించితివి. అలాగు చేయుట వలన నీవు ఈ దినమందు న్నట్టుగా ప్రసిద్ధినొందితివి. ఇదియు గాక పగటియందు మేఘస్థంభములో ఉండిన వాడవును, రాత్రికాలమందు వారు వెళ్లవలసిన మార్గమున వెలుగి చ్చుటకై అగ్ని స్థంభములో ఉండిన వాడవునై యుండి వారిని తోడుకొని పోతిని" (నెహెమ్యా 9:10-12).

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నుండి వెలుపలికి వచ్చిన కొన్ని శతాబ్ధముల తరువాత సొలొమోను తన కుమారునికి ఇట్లు చెప్పెను: "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవా యందు నమ్మికయుంచుము. నీ ప్రవర్తన యంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీత్రోవను సరాళము చేయును. నేను జ్ఞానినిగదా అని నీవనుకొనవద్దు. యెహోవాయందు భయభక్తులు కలిగి చెడుతనము విడిచి

పెట్టుము" (సామెతలు 3:5-7).

యిర్మియా దేవునికి ఇట్లు ఎలుగెత్తాడు: "యెహోవా తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును. యెహోవా నీవు నన్ను బొత్తిగా తగ్గింపకుండునట్లు నీ కోపమును బట్టి నన్ను శిక్షింపక నీ న్యాయవిధినిబట్టి నన్ను శిక్షింపుము. నిన్నెరుగని జనముల మీదను నీ నామమును బట్టి ప్రార్థింపని వంశములమీదను నీ ఉగ్రత కుమ్మరింపుము. వారు యాకోబును మ్రింగివేయుచున్నారు. నిర్మూలము చేయవలెనని వారు అతని మ్రింగి వేయు చున్నారు. వాని నివాసమును పాడుచేయుచున్నారు" (యిర్మియా 10:23-25).

పాతనిబంధనలోని ఈ లేఖ భాగములన్నియు ఒక పాఠమును విపులముగా మనకు బోధించు చున్నవి. మనమార్గము నేర్పరచు కొనుటకు మన స్వబుద్ధిని ఆధారము చేసికొనకూడదు. నీవు నమ్మకమైన క్రైస్తవుడవయితే దేవుడే దృఢపరచిన మార్గమును ఎంచుకొందువు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తును వీడిన తరువాత వారి మార్గము ఎఱ్ఱ సముద్రమునొద్దకు నడిపించినది. నరిగదా ఫరోచేతిలో ఓటమిని నిశ్చయించినది. నీవు నీ కొరకు ఏర్పరచుకొనిన మార్గము అపజయము నిస్తాదని గ్రహించినప్పుడు నీవు వెను దిరగాలి. దేవుని పూర్ణహృదయముతో విశ్వసించుచు మన స్వజ్ఞానము పై గాక దేవుని చిత్తముపై ఆధారపడుదము. "నీవాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునై యున్నది'' (కీర్తన 119:105).

-ఏరన్ కోజోర్ట్